
హుస్నాబాద్‌లోని బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్ వద్ద బారులు తీరిన ఓటర్లు


హుస్నాబాద్‌లో పోలింగ్ సరళిపై నాయకులతో చర్చిస్తున్న వొడితెల సతీశ్‌కుమార్



హుస్నాబాద్ బాలికల జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం


బెజ్జంకిలో పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు క్యూలో ఓటర్లు


హుస్నాబాద్ టౌన్: హుస్నాబాద్ పట్టణంలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు


కోహెడ : ఓటరు సరళిని పరిశీలిస్తున్న వొడితెల సతీశ్‌కుమార్


అక్కన్నపేట: మండల కేంద్రంలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

# క్యూలో నిలిచి.. ఓటేసి

- సాయంత్రం 5గంటల వరకు 77.81శాతం పోలింగ్ నమోదు
- ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన పోలింగ్
- పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పర్యవేక్షించిన బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్
- ఏసీపీ సతీశ్ ఆధ్వర్యంలో బందోబస్తు


ఎల్కతుర్తి : ఓటర్లతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్

హుస్నాబాద్, నవంబర్ 30 : హుస్నాబాద్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గురువారం ఉదయం 7గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ రాత్రి వరకు కొనసాగింది. ఓటర్లు పోలింగ్ కేంద్రాల బూత్‌ల వద్ద క్యూలైన్లలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హుస్నాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదు. ఈవీఎంలు కూడా సజావుగానే పనిచేసినట్లు అధికారులు తెలిపారు. ఉదయం మందకొడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం వరకు ఊపందుకుంది. సాయంత్రం 5గంటల తర్వాత కూడా పలు బూతుల్లో పోలింగ్ కొనసాగింది. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో రాత్రి 7.30 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ తన స్వగ్రామం హుజూరాబాద్ మండలం సింగాపురంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం హుస్నాబాద్ పట్టణంతో పాటు పలు మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వైద్యం, తాగునీటి సౌకర్యం కల్పించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధులు, దివ్యాంగులకు సిబ్బంది వీల్‌చైర్ల ద్వారా బూత్ లోకి తీసుకెళ్లి ఓటు వేయించారు. ఏసీపీ సతీశ్ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ మొత్తంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకపోవడంతో అధికారులు, పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. సాయంత్రం 5వరకు హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో 77.81 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. రాత్రి వరకు పోలింగ్ శాతం ఇంకా పెరిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.

**ఉదయం నుంచి ఉత్సాహంగా...**

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 30: పట్టణంలో అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరారు. గురువారం ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాలకు మహిళలు తరలిరావడం కనిపించింది. నూతనంగా ఓటుహక్కు వచ్చిన యువతీ, యవకులు సైతం ఓటువేసేందుకు ఉత్సాహంగా తరలివచ్చి ఓటుహక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు పెద్దసంఖ్యలో ఓటువేసేందుకు తరలివచ్చారు.

**కోహెడలో..**

కోహెడ, నవంబర్ 30 : మండలంలో గురువారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. చెంచెల్ చెర్వుపల్లిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ పోలింగ్ కేంద్రాల్లో ఓటరు సరళిని పరిశీలించారు. మండల కేంద్రంలోని 99వ బూత్‌ల్లో సమయం ముగిసినా పోలింగ్ కొనసాగింది.

**ఎల్కతుర్తి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన వొడితెల సతీశ్‌కుమార్**

ఎల్కతుర్తి, నవంబర్ 30 : ఎల్కతుర్తి పోలింగ్ కేంద్రాన్ని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సందర్శించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. కాగా ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. కాజీపేట ఏసీపీతో పాటు ఇద్దరు సీఐలు, 10 మంది ఎస్సైలు, 150మంది వరకు బీఎస్ఎఫ్, ఇతర విభాగాల పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## బెజ్జంకిలో 83 శాతం పోలింగ్ నమోదు

బెజ్జంకి, నవంబర్ 30 : అసెంబ్లీ ఎన్నికలు మండలంలో గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో ఉదయం ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం వరకు కొనసాగింది. మండలంలో 27994 ఓట్లు ఉండగా, 23110 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా 83 శాతం పోలింగ్ నమోదైంది. కాగా, పోలింగ్ ప్రక్రియను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గుండారం, బెజ్జంకిలో పరిశీలించారు. కేంద్రం ఎన్నికల వ్యయ పరిశీలకుడు యోగేశ్ సుఖ్‌దేవ్ బెజ్జంకిలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.


గుండారంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్


అక్కన్నపేట: అంతకపేటలో ఓటు హక్కును వినియోగించుకున్న జడ్పీవైస్‌చైర్మన్ రాజిరెడ్డి కుటుంబ సభ్యులు


హుస్నాబాద్ రూరల్: పందిల్లలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.